క్లుప్తంగా

'ట్రెంగ' హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యవర్గాలు



హన్మకొండ చౌరస్తా : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) హనుమకొండ, వరంగల్ జిల్లాల నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో రాష్ట్ర అధక్షుడు కొడమల్ల రవి ఆధ్వర్యంలో జరిగాయి. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మరుపల్ల మల్లయ్య, గౌరవ అధ్యక్షుడిగా పొట్లపల్లి రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మేకల రమేశ్, కోశాధికారిగా పొలుసారి దామోదర్, ప్రచార కార్యదర్శిగా గూడెపు వీరస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా భూక్యా కన్నా నాయక్, ప్రధాన కార్యదర్శిగా నాలిక ఆనంద్, ప్రచార కార్యదర్శిగా పెండ్లి రంజిత్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మీనారాయణ, ఐలేశ్ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు రవి తెలిపారు. రాష్ట్ర కోశాధికారి సలీంపాషా, బాధ్యులు మిట్టపల్లి వెంకటేశ్వర్లు, ఖదీర్‌ఖాన్, నరేందర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



చెన్నారావుపేట : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పాలాయి శ్రీనివాస్‌ను మండలంలోని లింగాపురం, చిన్న గురిజాల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. తొలుత శ్రీనివాస్‌కు పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల ఉపాధ్యక్షుడు, చిన్న గురిజాలకు చెందిన పసునూటి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు మాడిశెట్టి మొగిలి, మిట్టపెల్లి స్వామి, మినుముల రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు తప్పెట అఖిల్, మిట్టపెల్లి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చైర్మన్ హరీశ్‌రెడ్డికి..



నెక్కొండ : స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రావుల హరీశ్‌రెడ్డిని అతడి చిన్ననాటి స్నేహితులు ఆదివారం శాలువాలతో సన్మానించారు. తొలుత పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హరీశ్‌రెడ్డి స్నేహితులు చల్లా లక్ష్మారెడ్డి, దొడ్డ వెంకటేశ్వర్లు, కొమ్మా రెడ్డి రవీందర్‌రెడ్డి, డింగరి యామునాచారి, చల్లా పాపిరెడ్డి, బండి విజయభాస్కర్‌రెడ్డి, గడ్డం సూరయ్య, తాళ్లూరి తిరుపతి, ఇటుకాల సంజీవ, బండారి సారయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నెక్కొండ : మండలంలోని గుండ్రపల్లికి చెందిన గాండ్ల ఓదెలు కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండగా అతడితో కలిసి 1983–84లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం రూ.50 వేల సాయం అందజేశారు. అనంతరం పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

స్నేహితుడి కుటుంబానికి..



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం ప్రాంతానికి చెందిన గాదె కిషన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడితో కలిసి 1983–84లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం రూ.4 వేల సాయం అందజేశారు. అలాగే రెండు క్వింటాళ్ల బియ్యం అందించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఎస్సై ఆత్మహత్య కారకులను శిక్షించాలి

పర్వతగిరి : ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు దబ్బెట కృష్ణంరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు శాఖ ఉన్నతాధికారులను ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీనును సీఐ, పోలీసు సిబ్బంది వేధింపులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. తోటి ఉద్యోగులను వేధించే అధికారులపైనా, సిబ్బందిపైనా చట్టరీత్యా కఠినంగా శిక్షించి భవిష్యత్‌లో అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

● అధికారుల నిర్లక్ష్యంతోనే..

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేట మండలంలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని ప్రజలు బహిరంగంగానే విమర్శించారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న వ్యాఖ్యలు బలంగా వినవస్తున్నాయి.

వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామాల్లోని ఆకేరు వాగు పరీవాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోతాయని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. జేసీబీతో మట్టిని ట్రాక్టర్లలో పోసి బోరుమోటార్ల ద్వారా కడిగి ఇసుకను తీస్తున్నారు. ఈ ఇసుకను వరంగల్, వర్ధన్నపేట, రాయపర్తి మండలాలతోపాటు మహబూబాబాద్, తొర్రూరు మండలాల్లోని పలు గ్రామాలకు తరలిస్తున్నారు. అధికారులు స్పందించి ఇసుక తవ్వకాలు, రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



ల్యాబర్తిలో ఇసుక తోడుతున్న జేసీబీ

చర్యలు తీసుకోవాలి

ఆకేరు వాగులో ఇసుకను తవ్వుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు వారికే వంతపాడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తాం.

- కుందూరు మహేందర్‌రెడ్డి, బీజేపీ నాయకుడు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

ఖానాపురం : వారంతా బాల్యంలో కలిసి చదువుకున్నారు.. తర్వాత విడిపోయారు.. జీవితాల్లో స్థిరపడ్డారు.. పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా పాటుపడ్డారు. అయినా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలనుకున్నారు. ఎట్టకేలకు కోరిక నెరవేర్చుకున్నారు. సుమారు 45 ఏళ్ల తర్వాత కలుసుకుని చిన్ననాటి మధురానుభూతులను గుర్తు చేసుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు.

మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 1978–79లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాల్యంలో తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయుల నడుమ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒక్కొక్కరుగా వారి జీవితాలు, జీవన విధానాలను తోటి స్నేహితులతో పంచుకున్నారు. విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు శేషయ్య, అనంతరెడ్డి, లక్ష్మినారాయణ, సుబ్బారావు, నారాయణరావు, శ్యాంసుందర్‌రెడ్డి, దేవేందర్‌రావు, వీరస్వామి, శంకరయ్య, పూర్వవిద్యార్థులు వేముల వెంకటేశ్వర్‌రావు, అనసూర్య, అరుణ, భగవంతచారి, బాల్య, చిరంజీవి, ప్రమీల, రత్నాకర్, సోమశేఖర్, దేశాయిరెడ్డి, సోమేశ్వర్, సౌందర్య, పాల్గొన్నారు.

గుంత పూడ్చడానికి ఇంకెన్నాళ్లు..?

ఏటా వర్షాకాలంలో దుస్థితి
- ● ప్రయాణికులకు, సమీప ఇళ్ల ప్రజలకు ఇబ్బందులు
- ● పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

ఖానాపురం : మండల కేంద్రంలోని రెండో బస్టాండ్ సెంటర్‌గా గుర్తింపు పొందిన మనుబోతులగడ్డ వైపు వెళ్లే దారిలోని రోడ్డుపై ఏర్పడిన గుంతతో ప్రయాణికులకు, ప్రజలకు చింత తప్పడం లేదు. నిత్యం ఈ దారి మీదుగా ప్రజలు రాకపోకలు సాగించడం పరిపాటి. చిన్నపాటి వర్షం కురిసినా గుంతలో నీరు నిలుస్తోంది. అయినా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుంతలో పూడ్చడంలో ఇంకెన్నాళ్లు పడుతుందంటూ ప్రజలు, ప్రయాణికులు బహిరంగంగానే మండిపడుతున్నారు. మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండ, పెద్దమ్మగడ్డ, పాకాల దిశగా రాకపోకలు సాగించే రైతులు, వాహనదారులు,



బస్టాండ్ సెంటర్‌లో గుంతలో నిలిచిన నీరు

ప్రజలు గుంతలో నిలిచిన నీటిలో నుంచి వెళ్లలేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నీరు ఎప్పటికీ నిలిచి ఉంటుండగా సమీప ఇళ్ల ప్రజలు సైతం ఇబ్బంది పడుతున్నారు. అయినా గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి గుంతను వెంటనే పూడ్చివేసి నీరు నిల్వకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

సింగ్యానాయక్ సేవలు మరువలేనివి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

రాయపర్తి : భూక్యా సింగ్యానాయక్ సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. మండలంలోని సన్నూరు శివారులోని జయరాంతండా(ఎస్) సూర్యతండాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు భూక్య సింగ్యానాయక్–సావిత్రమ్మ దంపతుల విగ్రహాలను రవికుమార్ ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా సింగ్యానాయక్ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని చెప్పారు. సింగ్యానాయక్ స్ఫూర్తిని కొనసాగించేలా అతడి కుమారులు విజయ్, భిక్షం తల్లిదండ్రుల విగ్రహాలను తయారు చేయించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, బీజేపీ సీనియర్ నాయకుడు కుందూరు భీష్మారెడ్డి, మండల అధ్యక్షుడు వల్లకొండ రవి, నాయకులు నూనె అనిల్, రాపాక ప్రశాంత్, పెండ్యాల గణేశ్, గారె అశోక్, మంచాల సుమన్, సందీప్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.




విగ్రహాలను ఆవిష్కరిస్తున్న రవికుమార్

9న సీత్లా పండుగ నిర్వహించాలి

నర్సంపేట : ఈనెల 9న లంబాడీలు రాష్ట్రవ్యాప్తంగా సీత్లా (దాటుడు) పండుగ జరుపుకోవాలని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోతు జేతురాంనాయక్, డాక్టర్ ఉదయ్‌సింగ్ కోరారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. లంబాడి జాతి ప్రజలు ఏడుగురు దేవతలను సాంప్రదాయ పద్ధంతో పూజిస్తారని చెప్పారు. తుల్జాభవానీ, మేరామా యాడి, కంకాళీ మాత, హింగ్లా భవానీ, దోలంగళ్ మాత, సీత్లా భవానీ దేవతలకు పూజలు చేస్తారని తెలిపారు. పండుగను దేశవ్యాప్తంగా ఆషాడ మాసంలో శుక్ల పక్షం మొదటి వారం జూలై 9న మాత్రమే పండుగను ఘనంగా అన్ని తండాల్లో నిర్వహించి జాతి ఐక్యతను చాటాలని సూచించారు. లంబాడ బిడ్డలు, గ్రామ పెద్దలు, ఆడ బిడ్డలు, ఉద్యోగులు, మేధావులు సాంప్రదాయ యుత వేషధారణలో పలు రకాల నైవేధ్యాలు, గుగ్గిళ్లు, నీటితో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ధరావత్ వీరన్న, ఆంగోతు భద్రయ్య, లకావత్ మంగ్యా, గుగులోత్ బాలాజీ, జాటోతు చందర్‌సింగ్, బానోతు అమ్మ, తేజావత్ వాసునాయక్, భూక్య జగన్, ధరావత్ కీర్యా, బానోత్ తారాచంద్, మాలోతు రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమునిపాద జలపాతం వద్ద సందడి

గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానాగారం శివారు భూములవంచ సమీప దట్టమైన అడవిలో భీమునిపాద జలపాతం జాలువారుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో మండల కేంద్రంతో పాటు కేసముద్రం, నెక్కొండ, నర్సంపేట, తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు బీమునిపాదం చేరుకుని జలపాతం వద్ద సందడి చేశాడు. జలపాతం వీక్షిస్తూ ఆనందంగా గడిపారు. కాగా, ఇప్పుడిప్పుడే ఫారెస్టు అధికారులు జలపాతం వద్ద వసతులు కలిస్తున్నారు. కొమ్ముల వంచ నుంచి జలపాతం వరకు బీటీ రోడ్డు సౌకర్యం, మహిళలకు స్నానాలు చేసి దుస్తులు మార్చుకునేందుకు గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.



జలపాతం వద్ద పర్యాటకులు

వైభవంగా శివశక్తి వినాయక ప్రతిష్ఠాపనోత్సం

ఖిలా వరంగల్: ఆగస్టు 26న జరిగే శివశక్తి వినాయక ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తామని మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్ యాదవ్ అన్నారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ బంక్ జంక్షన్‌లో ఉత్సవ కమిటీ ప్రతినిధి చెన్నూరి దేవేందర్, అచ్చ వినోద్‌కుమార్ అధ్యక్షతన శివ శక్తి వినాయక ప్రతిష్ఠాపన కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా దామోదర్ యాదవ్ హాజరై మాట్లాడారు. ఆగస్టు 26 నుంచి 28 వరకు శ్రీగణపతి శివలింగం, నందీశ్వర సహిత పార్వతీ దేవీ విగ్రహాల పునఃప్రతిష్ఠాపన జరగనుందని తెలిపారు. సమావేశంలో నాగవెల్లి, చక్రధర్, సదానందం, భరత్, నర్సింహస్వామి, రాంహోహన్, తాళ్లపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పనిసరి

ఖిలా వరంగల్: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శరంగల్ శివనగర్‌లోని పద్మశాలి కమ్యూనిటీహాల్‌లో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో బుధారపు భాస్కర్ అధ్యక్షతన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ పదవీ విరమణ సన్మానోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హాజరై సత్యనారాయణ, సంధ్యారాణి దంపతులను సన్మానించారు. సమావేశంలో అడెపు శ్యాం, గడ్డం రవి, మెరుగు అశోక్, బాసాని శ్రీనివాస్, శ్రీరామ్ రాజేష్, శ్రీరామ్ రాజేష్, రాజ్ కుమార్, సాంబయ్య, రామారావు, బండి రమేష్, కుడికాల మనోహర్, వడ్డెపల్లి సతీష్, రమేష్ పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతే ఎమ్మార్పీఎస్ ధ్యేయం

నర్సంపేట : దళితుల అభ్యున్నతే ఎమ్మార్పీఎస్ ధ్యేయమని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసి శోభన్‌బాబు తెలిపారు. ఆ పార్టీ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అంబేడ్కర్ సెంటర్‌లో శోభన్‌బాబు ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్ల గడచినా దళితులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ ఇంకా వెనుకబడి ఉన్నారని తెలిపారు. కుల పీడనను రూపుమాపడానికి దళిత జాతి ఏకమై పోరాడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి బాబు, నాయకులు చిలపాక బాబు, సతీశ్, భరత్, రాజు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, కొత్తూరు గ్రామాల్లో కేక్ కట్ చేయడంతోపాటు ఎమ్మార్పీఎస్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కందికట్ల విజయ్‌మాదిగ మాట్లాడారు. కార్యక్రమాల్లో నాయకులు ఐత రాజు, వశపాక కుమార్, సీనపెల్లి రమేశ్, ఐత కుమార్, ఐత విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని నల్లబెల్లిలో జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మామిడాల సుదర్శన్, నవీన్‌కుమార్, నాయకులు కొట్టం రాజు, వీరభద్రయ్య, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



నర్సంపేట : జెండా ఆవిష్కరిస్తున్న శోభన్‌బాబు

మొండ్రాయిలో...

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాతాళ్ల రమేశ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పరికి యాకయ్య, రాజేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పతాకాన్ని కొలగాని రవి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సూరీడు, సదానందం, నరేశ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు బొట్ల ప్రతాప్ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, బొట్ల నరేశ్, రవి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని పాత మగ్దుంపురంలో యువ జ్యోతి యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలో ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మేకల సదయ్య జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మాదాసి దేవరాజ్, రమేశ్, పరికి నవీన్, చుంచు రాజశేఖర్, ముక్తిషోర్, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : వర్ధన్నపేటలో..

రాయపర్తి (వర్ధన్నపేట) : వర్ధన్నపేట మండల కేంద్రంలో, నల్లబెల్లిలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమాల్లో నాయకులు గోలి సుధాకర్, బిర్రు దయాకర్, వశపాక కుమార్, కొండేటి రాములు, బిర్రు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సుదర్శన్, నారాయణ, రాజు, విజేందర్, ఎల్లస్వామి, కుమార్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రోస్ సెంటర్‌లో రైతుల ఆందోళన



రాయపర్తి(వర్ధన్నపేట): వరి విత్తనాలు మొలకెత్తలేదంటూ రైతులు వర్ధన్నపేట ఆగ్రోస్ సెంటర్‌లో ఆదివారం ఆందోళన చేశారు. వర్ధన్నపేట మండలంలోని బండౌతాపురం గ్రామానికి చెందిన ఉల్లి విజేందర్, జఫర్‌గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన బెల్లి విజయ్‌కుమార్ కేఎన్ఎం 1638 విత్తనాలను కొనుగోలు చేసి పొలంలో విత్తారు. ఈ క్రమంలో మొలకెత్తకపోవడంతో ఇద్దరు వర్ధన్నపేట ఆగ్రోస్ సెంటర్‌కు చేరుకొని యజమానితో వాగ్వాదం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐదు బస్తాల్లో 2 బస్తాలు మొలకెత్తినప్పటికీ 3 బస్తాలు మొలకెత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగ్రోస్ సెంటర్ యజమానిపై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో 9 గొర్రెలు మృతి

ఖానాపురం : విద్యుదాఘాతానికి గురై 9 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని బుధరావుపేటలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బుధరావుపేటకు చెందిన గణపారపు సదయ్య అతడి గొర్రెలను మేత కోసం రోజు మాదిరిగానే గ్రామ శివారులోకి తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి తీసుకొస్తుండగా వర్షం కురవడంతో ఇంటికి చేరిన గొర్రెల మందను తన రేకుల షెడ్డులోకి పంపించాడు. ఈ క్రమంలో షెడ్ చుట్టూ ఉన్న ఫెన్సింగ్ తీగలకు గొర్రెలు తగిలాయి. అప్పటికే ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా అవుతున్న ఫెన్సింగ్‌కు తగలడంతో తొమ్మిది గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన గొర్రెల విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

మొక్కలు నాటి సంరక్షించాలి

● సీఎస్ఐ చర్చిలో వేడుకగా వనమహోత్సవం

చెన్నారావుపేట : సమాజంలోని ప్రతీఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని రెవరెండ్ సహోదర్ కోరారు. మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం వేడుకగా నిర్వహించారు. విరివిగా మొక్కలు నాటారు. అనంతరం సహోదర్ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలకమని చెప్పారు. మొక్కలు పెరిగి వృక్షాలుగా ఎదిగి సమాజ హితానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. అందుకే ప్రజలు మొక్కలు నాటి అంతటితో వదిలేయకుండా వాటిని సంరక్షించి మహావృక్షాలుగా ఎదిగేలా చొరవ చూపి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. వనమహోత్సవాన్ని ప్రజలందరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్ట్రేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ బండారి భిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజలియమ్ కన్వీనర్ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, సాంబయ్య, అనిల్, మర్రి రమేశ్, శ్రీను, శోభన్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

నర్సంపేట రూరల్ : అనుమానాస్పద స్థితిలో బావిలో పడి ఒకరు మృతిచెందిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నర్సంపేట పట్టణంలోని ఇందిరమ్మకాలనీ చెందిన ఎస్‌కే రహీం (45) అదే కాలనీలో కిరాణం, బెల్టుషాపు నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య షాహేదా, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈనెల ఒకటో తేదీన కుమారుడికి ఆపరేషన్ ఉండడంతో ఖమ్మం పట్టణానికి షాహేదా తీసుకుని వెళ్లింది. ప్రస్తుతం ఖమ్మం ఆస్పత్రిలోనే వారు ఉన్నారు. రహీం ఒక్కడే ఇంటి వద్ద ఉంటూ షాపు చూసుకుంటున్నాడు. ఏమైందో తెలియదు కానీ ఆదివారం ఉదయం చూసే సరికి బావిలో శవమై తేలాడు. దీంతో స్థానికులు గమనించి పోలీసులు, కుటుంబ సభ్యులను సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలు పరిశీలించారు. బావిలో నుంచి రహీం మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం తరలించారు. రాత్రివేళ ఎవరో వచ్చి రహీంను కొట్టి బావిలో పడేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రహీం (ఫైల్)

20న శ్రీవైష్ణవ సేవా సంఘం రజతోత్సవం

ఖిలా వరంగల్: జూలై 20న హైదరాబాద్‌లో జరిగే శ్రీవైష్ణవ సేవా సంఘం తెలంగాణ రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యాదగిరాచార్యులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం వరంగల్ ఫోర్ట్‌రోడ్డు శివనగర్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు వెలగలేటి సేనా చార్యుల అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రజితోత్సవ వేదికగా అర్చకులు, నిరుపేద, మధ్య తరగతి శ్రీవైష్ణవ బంధువుల సమస్యలపై చర్చించి, పరిష్కారం దిశగా పలు తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బీఎస్ చారీ, బుచ్చమాచారీ, తిరువరంగం ప్రభాకర్, ఏవీఎల్ఎన్ చారీ, రంగాచార్యులు, డింగరి శ్రీకాంత్, శేషాచారి, గోవర్ధన్, శ్రీనివాస చారీ, తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి అలంకారంలో శ్రీలలితాదేవి

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీలలితాదేవి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వర చారి ఆధ్వర్యంలో శ్రీలలితాదేవి అమ్మవారిని కూరగాయలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని శ్రీలలితాదేవి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంరాజేష్, అడెపు శ్యాంసుందర్, రావికంటి ఆశోక్, యాదిగిరి, మల్లయ్య పాల్గొన్నారు.

